అభివృద్ధికి నిధుల వరద

● ఎమ్మెల్యే దివాకర్ రావు

శ్రీరాంపూర్/మంచిర్యాలటౌన్/మంచిర్యాలఅగ్రికల్చర్/లక్సెట్టిపేట/నస్పూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధుల వరద పారిస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి వార్డు అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. అభివృద్ధి పనులకు అడిగిందే తడువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలోని పలు మండలాల్లో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

- జిల్లా కేంద్రంలో రూ.45లక్షల పీఏసీఎస్ నిధులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి, ఐదో వార్డు సాయికుంటలో గోదావరి వాడకు రూ.1.60కోట్ల నిధులతో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి భూమి పూజ చేశారు.కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, సహకార సంఘం డైరెక్టర్లు బుద్దర్తి అశోక్, చంచు పోషయ్య, భూమయ్య, లలిత, కొమురయ్య, సత్యనారాయణ, కౌన్సిలర్ హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాత కలెక్టరేట్ భవనంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.
- నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, డ్రెయినేజీ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు రూ.3కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
- లక్సెట్టిపేటలో రూ.60లక్షలతో వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస గౌడ్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- హాజీపూర్ మండలం కర్ణమామిడిలో సమగ్రశిక్షణ పథకం కింద మంజూరైన రూ.3.50కోట్ల నిధులతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ నహీంపాషా, పీఏసీఎస్ చైర్మన్ కోటి సత్తయ్య, ఎంపీటీసీ జాడి వెంకటేశ్, ఎంపీడీఓ అబ్దుల్‌హై, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నస్పూర్‌లో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


చీర అందజేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను మహిళలకు, యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీలు శకుంతల, శుభాష్‌రావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, ఉప సర్పంచ్ రాజేశ్వరి, కార్యదర్శి కార్తీక్ రాజ్, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో జనరంజక పాలన'

బెల్లంపల్లి: రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బజారు ఏరియాలోని మహేశ్వరి భవన్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను బుధవారం ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు పంపిణీ చేశారు. బతుకమ్మ వేడుకలను నిరుపేద మహిళలు సైతం ఆనందోత్సవాలతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో, ముఖ్యమంత్రి కేసీఆర్ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్, తహసీల్దార్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కులు పంపిణీ

బెల్లంపల్లి: మున్సిపాలిటీకి చెందిన తొమ్మిది మంది మహిళలకు మంజూరైన షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుధవారం మహేశ్వరి భవన్‌లో అందజేశారు.

ఆదరించండి.. అండగా ఉంటా

భీమిని/నెన్నెల: సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నెన్నెల ఎంపీడీఓ కార్యాలయంలో, కన్నెపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో యువకులకు క్రీడాకిట్లు, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. నెన్నెల మండలం నందులపల్లి, గన్‌పూర్, కోణంపేట గ్రామాల్లో రూ.20 లక్షల నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కన్నెపల్లి మండలం ఆనందాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ, రూ.31లక్షలతో నిర్మించిన మండల విద్యావనరుల కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నెన్నెలలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, కన్నెపల్లిలో జెడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ శ్రీరామరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆకుతోట రాజన్న, ఎంపీటీసీ భారతి, లతశ్రీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన


ఎన్‌సీసీ క్వారీలో అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది


అటవీప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ...

మంచిర్యాలరూరల్(హాజీపూర్): వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎన్‌సీసీలోని ఉషోదయ విద్యార్థులకు వనదర్శిని కార్యక్రమంలో భాగంగా అటవీ ప్రాంతాల్లో జంతు సంరక్షణకు చేపట్టే చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లక్సెట్టిపేట అటవీ రేంజ్ అధికారి నాగావత్ స్వామి ,ఎఫ్ఎస్ఓలు ఎం.డీ.అతావుల్లాహ్, ఎం.విజయ్‌కుమార్, ఎఫ్‌బీఓలు వై.తిరుపతి, రతన్‌సింధూ, ఎం.సుభాశ్, ఎం.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటపల్లి: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని కోటపల్లి ఎఫ్ఆర్వో రవి అన్నారు. వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోటపల్లి ఫారెస్టు అధికారులు అటవీ ప్రాంతంలో 20కిలోమీటర్ల దూరం నడుస్తూ పెట్రోలింగ్ నిర్వహించారు. అటవీప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా బీట్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో లావణ్య, ఎఫ్‌బీవో సాగర్, రవీందర్, సెక్షన్ అధికారి రాందాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జన్నారం: వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా బుధవారం జన్నారం అటవీ డివిజన్ కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఏకో సిస్టం అనే అంశంపై చిత్రలేఖనం, బయోడైవర్సిటీ అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో మాధవరావు మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. విద్యార్థుల్లో ఏకో సిస్టం, జీవ వైవిధ్యం, వన్యప్రాణులపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి హఫీజోద్దీన్, కలమడుగు ఉన్నత పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెతో విద్యార్థులకు తిప్పలు



నెన్నెల: రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమ్మె కొనసాగుతోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డింపు నిలిచిపోయింది. దూర ప్రాంతాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి భోజనం తప్పడం లేదు. పాఠశాలల్లో స్థానిక విద్యార్థులు మధ్యాహ్నం ఇళ్లకు వెళ్లి అన్నం తిని వస్తుండగా, పొరుగు గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు టిఫిన్ బాక్స్‌లు వెంట తెచ్చుకుంటున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన

తాండూర్: అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రెడ్డి మల్లక్క, శంకరమ్మ, శారద, హన్మక్క, శాంత, తార, వరలక్ష్మి, అనూష, కళావతి, సరోజ పాల్గొన్నారు.

5శాతం ఐఆర్ జీవో రద్దు చేయాలని నిరసన


ఐటీఐలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మంచిర్యాలఅర్బన్: రాష్ట ప్రభుత్వం ప్రకటించిన 5శాతం ఐఆర్ జీవో రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ఐటీఐలో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంగనూరి చందర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఐఆర్ ఉండాలి కానీ, ఐదుశాతం ఐఆర్ ఇవ్వటం అన్యాయమన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని ఆశించామని, ప్రభుత్వం ఉద్యోగులను చిన్నచూపు చూస్తుందన్నారు. పెండింగ్‌లో మూడు డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలన్నారు.

భీమారం కేంద్రీయ నర్సరీలో 'వనవిహార్'


మొక్కలపై అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

భీమారం: అటవీశాఖ ఆధ్వర్యంలో భీమారం సమీపంలోని కేంద్రీయ నర్సరీలో విద్యార్థులతో వనవిహార్ కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు నర్సరీల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కల గురించి అటవీశాఖ సెక్షన్ అధికారి రామకృష్ణ విద్యార్థులకు వివరించారు. అడవిలో ఉండే వృక్షాలపై అవగాహన కల్పించారు. చాలావరకు మొక్కలు ఔషధాలుగా పనిచేస్తాయన్నారు. ఇప్పటికి చాలామంది మొక్కలను ఔషధాలుగా ఉపయోగించుకొని, ఆరోగ్యాలను బాగు చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులకు ప్రతి మొక్క గురించి వివరించి, వాటిని ప్రత్యక్షంగా చూపేందుకే అటవీశాఖ వనవిహార్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఇందులో బీట్‌ఆఫీసర్ శివ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ట్రీగార్డ్స్ దొంగిలిస్తే చర్యలు

మందమర్రిరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి సారంగపల్లి గ్రామం వెళ్లే వైపు రోడ్డు పక్కన నాటిన మొక్కలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయగా, కొందరు దొంగిలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ట్రీగార్డ్స్ దొంగిలించే వారిపై చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎవరైనా ఎత్తుకెళ్తున్నట్లు చూస్తే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి అధికారులు గడిచిన మూడు నెలల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ఆశ వర్కర్ల భిక్షాటన

భీమిని: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆశ వర్కర్లు భీమిని మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పత్తిలో కలుపు నివారణ చర్యలపై అవగాహన

కోటపల్లి: పార్‌పల్లిలో పత్తిలో కలుపు నివారణ చర్యలు, ఎరువుల వాడకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఏవో మహేందర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో రాజుకుమార్, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

దండేపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాల పోస్టర్లను దండేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, జెడ్పీటీసీ నాగరాణి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సతీష్, ఎంపీటీసీలు శ్రీనివాస్, మోహన్, సర్పంచ్ శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

'ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తుంది'

భీమారం: తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ నాయకులు నూకల రమేశ్ ఆరోపించారు. మండలంలోని దాంపూర్‌లో బుధవారం ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ కందుల రమేశ్, ఆత్రం తిరుపతి పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

దండేపల్లి: మండలంలోని కొర్విచెల్మలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముత్యంపేట బ్రాంచి ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. బ్యాంకు రుణాలు, భీమా పథకాలపై కళాజాత బృందం పాటల ద్వారా ప్రజలకు వివరించారు.

కేటీఆర్ సభకు తరలివెళ్లిన నాయకులు

జన్నారం: నిర్మల్‌లో జరిగిన కేటీఆర్ సభకు జన్నారం మండలం నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ వాహనాలు ఏర్పాటు చేశారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన

తాండూర్: ఎన్నికలను పురస్కరించుకుని తయారు చేసిన తుది ఓటరు జాబితాను అధికారులు ప్రదర్శించారు. మండలంలోని గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద బుధవారం ఓటరు జాబితాను ఓటర్లకు అందుబాటులో ఉండేలా గోడలపై అంటించారు. బోయపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటరు జాబితా ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత కనుమరుగు..!



వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఇంటి పరిసరాల్లో నీళ్లు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, వివిధ శాఖల అధికారులు చెబుతున్నప్పటికీ, కొన్ని చోట్ల అది కానరావడం లేదు. దండేపల్లి మండలం కర్ణపేట పంచాయతీ పరిధిలోని పెంద్లిమడుగు గిరిజన గ్రామంలో ఇళ్ల చుట్టూ భారీగా నీళ్లు నిలిచి ఉన్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి, నీళ్లు తొలగించుకునేలా గిరిజనులకు తగిన అవగాహన కల్పించి, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకునేలా చేయాలని పలువురు కోరుతున్నారు. - దండేపల్లి

క్రికెట్ జట్టుకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్

బెల్లంపల్లి: జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా క్రికెట్ జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. అండర్-14 విభాగంలో నిర్వహించిన పోటీల్లో బెల్లంపల్లికి చెందిన ఎ.కుందన్, ఆర్.అభినవ్, ఆర్.రిత్విక్, టి.పవనసుత, అండర్-17 విభాగంలో సాత్విక జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వారు త్వరలో నిర్మల్‌లో జరిగే జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారు. జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను బుధవారం ఏఎంసీ క్రీడామైదానంలో మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య శాలువా కప్పి సత్కరించారు. జోనల్ పోటీల్లో సత్తాచాటాలని సూచించారు. కార్యక్రమంలో క్రికెట్ జట్టు కోచ్ విజయ్, సీనియర్ క్రీడాకారులు వేణు, శ్రీనివాస్, తిరుపతి, ఉమామహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక ట్రినిటీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన అండర్-14, అండర్-17 క్రికెట్ పోటీల్లో జోనల్ లెవల్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14లో అర్జున్, శర్వానంద్, సిద్ధార్థ, విశ్వతేజ, అండర్-17లో సహస్రలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జోబిన్ తెలిపారు.

గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల ధర్నా


నినాదాలు చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు

మందమర్రిరూరల్: తపాలాశాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఎనిమిది గంటల పని సమయం కల్పించాలని గ్రామీణ డాక్ సేవక్ సభ్యులు జాఫర్‌ఖాన్, శంకర్‌లింగం డిమాండ్ చేశారు. మందమర్రి పట్టణంలోని కళ్యాణిఖని సబ్ పోస్టాఫీస్ వద్ద బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పోచయ్య, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సిబ్బంది సమ్మె

తాండూర్: సమస్యల పరిష్కారం కోసం తపాలా ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. తాండూర్ సబ్‌పోస్ట్ ఆఫీస్ వద్ద ఉద్యోగులు, సిబ్బంది బుధవారం సమ్మె చేశారు. మాదారం, రేచిని, తాండూర్ తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం కృషి


చెరువులో చేప పిల్లలు వదులుతూ..

తాండూర్: మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ అన్నారు. మండలంలోని బోయపల్లి గ్రామ శివారులోని చెరువులో బుధవారం మత్స్యకారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. మండలంలోని 28చెరువు కుంటల్లో వదలడానికి 12లక్షల చేప పిల్లలు సరఫరా చేసినట్లు తెలిపారు. చేప పిల్లలను శ్రద్ధగా పెంచి, లాభాలు గడించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమ సునీత, ఎంపీటీసీ మాసాడి శ్రీదేవి, నాయకులు కంపెల చిన్నయ్య, రౌతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జంతుశాస్త్రంపై ఉపన్యాసం ఏర్పాటు చేశారు. సింగపూర్‌లోని ఫార్మ కంపెనీలో బయోటెక్ క్వాలిటీ కంపెనీ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పి.చందన్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఆర్‌డీఎన్ఏ టెక్నాలజీ అలాగే ఫార్మా కంపెనీ ఓవర్‌వ్యూ జాబ్స్, శిక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం చందన్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపకులు కృష్ణగోపాల్, జగ్‌పాల్ పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి


రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

శ్రీరాంపూర్: రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా తెలిపారు. ఆర్కే 5గనిపై బుధవారం నిర్వహించిన రక్షణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వాహణలో రక్షణతో పని చేయాలని సూచించారు. గనుల్లోనే కాకుండా కార్మికులు విధులకు వచ్చేటప్పుడు బైక్‌వస్తే హెల్మెట్లు, కారులో వస్తే సీట్ బెల్ట్ ధరించి రావాలని సూచించారు. అనంతరం గనిలోకి దిగి రక్షణ చర్యలను పరిశీలించారు. కార్యక్రమంలో గని మేనేజర్ అబ్దుల్ ఖాదర్, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, అండర్ మేనేజర్లు రాజేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ కోర్సులకు శిక్షణను ఇచ్చే శిక్షకుల కోసం బుధవారం ఎంపిక ప్రక్రియ జరిగింది. టైలరింగ్, ప్యాషన్‌డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్, జ్యూట్‌బ్యాగ్ మేకింగుల కోసం శిక్షణ ఇవ్వడానికి 32మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 13మందిని ఎంపిక చేసినట్లు ఏరియా ఎస్‌వోటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, అధికారులు రాజన్న, ప్రసాద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడా సామగ్రి పంపిణీ


స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్న సర్పంచ్ రవి, ఎంపీడీవో సత్యనారాయణ

జన్నారం: మండలంలోని పొనకల్, కామన్‌పల్లి గ్రామాల్లో బుధవారం ప్రభుత్వం నుంచి అందించిన క్రీడా సామగ్రిని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు భూమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, డంబుల్స్, రింగ్స్, స్కిప్పింగ్‌లను పంపిణీ చేసిందని, క్రీడా మైదానాల్లో నిత్యం సాధనకు వచ్చే క్రీడాకారులకు సామగ్రి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామన్‌పల్లి సర్పంచ్ మానస, ఈవో రాహుల్, నాయకులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని షెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ క్రీడా కిట్స్ బుధవారం అందజేశారు. స్థానిక సర్పంచ్ మేడి రవి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో అనిల్‌కుమార్ స్థానిక యువకులకు, విద్యార్థులకు పంపిణీ చేశారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాధిక, రామ్మోహన్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


డంపింగ్ యార్డు పరిశీలిస్తున్న డీపీవో

జన్నారం: గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్య పనులు జరగాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. మండలంలోని మహ్మదాబాద్, మల్యాల, దేవునిగూడ, జన్నారం, కలమడుగు గ్రామాల్లో బుధవారం ఆయన పారిశుధ్య పనుల తీరును పరిశీలించారు. కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీవో రమేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు.